

వేలిపై సూక్ష్మ కళాఖండం ఫిడ్ జెట్ స్పిన్నర్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాఖండాల శిల్పి,సూక్ష్మ కళాఖండాల తయారీలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన తాళబత్తుల సాయి మరో సూక్ష్మ కళాఖండం ఫిడ్ జెట్ స్పిన్నర్‌ను రూపొందించారు.శనివారం ఆయన మాట్లాడుతూ 0.500 గ్రాముల వెండితో, 4 అతి చిన్న బేరింగులతో, 10 మిల్లీ మీటర్లు ఎత్తు,1.5 మిల్లీమీటర్ల మందంతో దీనిని రూపొందించానన్నారు. దీని నిర్మాణానికి మూడు గంటల సమయం పట్టిందన్నారు.ఈ స్పిన్నర్‌ను మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు వినియోగిస్తారన్నారు.

బొటన వేలిపై సూక్ష్మ కళాఖండం

గురువులకూ పరీక్షే..

- 3 నుంచి పదో తరగతి పరీక్షలు
- ఏమరపాటుగా ఉంటే టీచర్లకూ శిక్ష తప్పదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పదో తరగతి పరీక్షలు ఈసారి విద్యార్థులకే కాకుండా, పరీక్షలు పర్యవేక్షించే గురువులకూ కష్టంగా మారాయి. పరీక్షల నిర్వహణలో పొరపాట్లు, జరిగితే సంబంధిత ఇన్విజ్ లేటర్లను విధుల నుంచి తప్పించి, తహశీల్దార్ కార్యాలయాల్లో కూర్చోవలసి వస్తుందంటూ సర్కారు. ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పరీక్షలు పర్యవేక్షించే గురువులు సరికొత్త పరీక్షను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈసారి ఉపాధ్యాయులు పరీక్ష గదుల్లో ఇతరులు అడుగుపెట్టకుండా అప్రమత్తం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

సర్వం సిద్ధం - డిఇఒ : జిల్లాలో 373పరీక్ష కేంద్రాల్లో 75,084 మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారని డిఇఒ కె.అన్నపూర్ణ శనివారం తెలిపారు. ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు.

ఇన్విజిలేటర్ల బాధ్యతలు ఇవే : పరీక్షల విధుల్లో వున్న ఉపాధ్యాయులు ఉదయం 8.30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా కేంద్రంలోకి సెలిఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకూడదు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులు ప్రవేశించే ముందే వారి వద్ద ఎలాంటి నిషేధిత వస్తువులు, స్లిప్పులు, లేవని నిర్ధారణ చేసుకోవాలి. పరీక్షకు ముందు ఇన్విజిలేటర్లకు లాటరీ ద్వారా నిర్వహించిన గదుల్లోకి వెళ్లాలి, తప్పని సరిగా గుర్తింపు కార్డు నుంచుకోవాలి. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి ఫోటోలో విద్యార్థి, పరీక్ష రాస్తున్నది ఒక్కరే అని నిర్ధా రించుకోవాలి. అనుమానం వస్తే ఆ విద్యార్థి వివరాలను చీఫ్ సూప రింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. విద్యార్థుల ఓఎంఆర్ షీట్లను పరిశీలించి.. మెయిన్ ఆన్సర్ షీటకు సీరియల్ నంబరు ఉన్నదీ. లేనిదీ సరిచూసు కోవాలి. విద్యార్థులు ఓఎంఆర్ షీట్లపై సంతకం చేసిన తరువాత, ఇన్విజి లేటర్లు. సంతకం చేయాల్సి ఉంటుంది. ఉదయం 9.25 గంటలకు స్టిక్కర్స్ వేయడం పూర్తి చేయాలి. పరీక్ష రాసిన విద్యార్థి ఆన్సర్ షీట్ చివరిలో 'ది ఎండ్ అని రాసి సంతకం చేయాలి. ఇన్విజిలేటర్ బయటకు వెళ్లాల్సి వస్తే రిలీవర్ను ఉంచి వెళ్లాలి. పరీక్షల నిర్వహణలో బయట నుంచి ఎలాంటి రాజకీయ వత్తిడి వచ్చినా, విషయం చీఫ్ సూపరింటెండెంటుకు తెలియచేయాలి.

పది ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ

-ప్రతి విద్యార్థి పైనా దృష్టి పెట్టి చదివించిన ఉపాధ్యాయులు
- ప్రణాళికాబద్ధంగా యాక్షన్ ప్లాన్ అమలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పదో తరగతి ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ చేపట్టారు.ఈనెల 3 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. సబ్జెక్టులపై పట్టు సాధించేలా విద్యార్థులను సమాయత్తం చేస్తున్నారు. భయాందోళనలకు గురి కాకుండా ముందు నుంచే ప్రత్యేక ప్రణాళికతో చదివించి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసేలా అవగాహన కల్పిస్తున్నారు. స్థాయిల వారీగా విద్యార్థులను విభజించి రోజువారీ లక్ష్యాలతో బోధిస్తున్నారు. కాకినాడ జిల్లాలో 136 కేంద్రాల్లో జరగనున్న పదో తరగతి పరీక్షలకు 29,994 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి హైస్కూల్లో విద్యార్థులకు సమగ్ర పరీక్ష విధానంపై అవగాహన కల్పించారు. ఉదాహరణకు ప్రత్తిపాడు జడ్‌పి హై స్కూల్ లో 135 మంది విద్యార్థులు చదువుతున్నారు. తెలుగు మీడియంలో 79 మంది, ఇంగ్లీష్ మీడియంలో 56 మంది ఉన్నారు.ఇక్కడ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు జరిపారు. ఈ తరగతులు మార్చి 30వ తేదీ వరకు కొనసాగాయి. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు జరిపారు. ఉదయం ఒక్కో సబ్జెక్టులో అనుమానా లను నివృత్తి చేయడం, చదివించడం, సాయంత్రం ఆ సబ్జెక్టులకు సంబంధించి స్లిప్ టెస్టులు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యా లను అంచనా వేసి అందుకు అనుగుణంగా ప్రిపరేషన్‌లో మార్పులు చేపడుతూ ప్రణాళికతో ఉపాధ్యాయులు ముందుకు వెళ్లారు.

ఆగష్టు నుంచే ప్రత్యేక తరగతులు

ఇక్కడ ఆగస్టు నుంచే విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ అమలు మొదలు పెట్టారు. వన్ అవర్ టైమ్ టేబుల్ ప్రకారం ప్రతి పీరియడ్ 45 నిముషాలకు బదులు ఉదయం 9.15 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ సబ్జెక్టుల వారీగా గంట చొప్పున క్లాసులు బోధించారు. క్లాసుల తర్వాత సాయంత్రం 20 మార్కుల ప్రకారం రివిజన్ టెస్టులు నిర్వహించారు. ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో పెట్టిన పేపర్ ను రాయిస్తూ వెంటనే వాల్యూషన్ చేసి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చాప్టర్‌ల వారీగా వారానికి 6టెస్టులు జరిపారు.

ఆన్‌లైన్‌లో మెళకువలు

ఈ స్కూల్లో ప్రత్యేకంగా గుంటూరుకు చెందిన ఎస్‌ఎంఎస్ సొసైటీ లైఫ్ స్కూల్స్ ఫర్ బ్రైట్ ఫ్యూచర్ పేరుతో నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ అచ్చారావు ఆన్ లైన్లో బాలబాలికలకు విడివిడిగా వారం రోజుల పాటు రోజుకి మూడు గంటల పాటు సబ్జెక్టుల వారీగా మెళుకువలు నేర్పించారు. పరీక్షలు అంటే భయం వీడేలా అవగాహన ఇవ్వడంతోబాటు సమాజం, ఆరోగ్యం వంటి అంశాల్లో తర్ఫీదు ఇచ్చారు.

ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

చదువుపై మరింతగా ఆసక్తి పెంచాం

తొలుత పిల్లలకు పదో తరగతి పరీక్షలు అంటే భయం పోగొట్టాం. చదువుపై మరింతగా ఆసక్తిని పెంచేందుకు కృషి చేశాం. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను తీర్చిదిద్దాం. ఇక వారిలో భయం తొలగిపోయింది.

వై.అచ్చిరాజు, హెచ్‌ఎం, ప్రత్తిపాడు జడ్‌పి హైస్కూల్

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాం

చదువుల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం వలన వారిలో పరీక్షల పట్ల ఆసక్తి పెరిగింది. అనుమానాలను నివృత్తి చేశాం. సబ్జెక్టు పరంగా అర్థమయ్యేలా పాఠాలను బోధించాం.

పి. వెంకటరమణ, టీచర్

ప్రత్యేక తరగతులతో ఉపయోగం

ప్రత్యేక తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అదనపు తరగతుల వల్ల పాఠ్యాంశాల పునచ్ఛరణతోపాటు ఏమైనా సందేహాలు వుంటే అప్పటికప్పుడు ఉపాధ్యాయు లను అడిగి నివృత్తి చేసుకుంటున్నాం. ప్రతీ పాఠ్యాంశంపై పరీక్షలు నిర్వహిస్తుండడంతో సబ్జెక్టుపై పూర్తి అవగాహన ఏర్పడింది. పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తామనే నమ్మకం ఏర్పడింది.

కె.అనిత,పదో తరగతి విద్యార్థి

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- కేంద్ర కార్మిక సంఘాల ధర్నా
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేక ఉద్యమానికి 700 రోజులు

ప్రజాశక్తి - కాకినాడ

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమానికి ఏప్రిల్ ఒకటో తారీకు 700 రోజులైన సందర్భంగా రాష్ట్రవ్యాప్త కేంద్ర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా కాకినాడలో స్థానిక జిజిహెచ్ ఎదురుగా పూలే విగ్రహం వద్ద శనివారం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు బేబీ రాణి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్‌లు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ నూరు శాతం అమ్మాలనే కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖనగరంలో గాంధీ బొమ్మ వద్ద చేస్తున్న నిరసన దీక్షకు ఏప్రిల్ 1వ తేదీకి 700 రోజులయిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శనివారం కాకినాడ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేస్తున్నామన్నారు. గత 26 మాసాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోరాటం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం దిశగా కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకోగలిగిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బిడ్‌లో నెంబర్ వన్‌గా వచ్చిన రాజస్థాన్ మైన్స్ ను విశాఖ స్టీల్ ప్లాంట్ కొనకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఒక్క దానికే రైల్వే రాక్‌లు ఇవ్వకుండా కేంద్రం అడ్డుపడు తోందని, కార్మికులకు, అధికా రులకు పెరిగిన జీతాలు 2017 నుంచి పెంచలేదని, కోవిడ్‌ను అడ్డం పెట్టుకుని కార్మికులకు పదోన్నతులు పూర్తిగా ఆపేశారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.యేసులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్లో స్టీల్ ఉత్పత్తి గురించి తెలియని అధికారులను తెచ్చి సీఎండీగా విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం రుద్దుతోందని, స్టీల్ ప్లాంట్‌ను నష్టాల్లో చూపించి తొంద రగా పోస్కోకు, కార్పొరేట్లకు అమ్మాలనే దుర్మార్గమైన కుట్ర కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. బొగ్గు ముడి ఖనిజం తెచ్చే ప్లాంట్‌ను నడిపించేందుకు ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ మార్చి 27న స్టీల్ యాజమాన్యం ఏకపక్షంగా ప్రకటించిందన్నారు. గుర్తింపు యూనియన్‌తో కూడా మాట్లాడకుండా ప్రకటించడాని ఖండిస్తున్నామన్నారు. టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయి బాబా, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బంగారు సత్యనారాయణలు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ఈ పరిణామాలను ఎక్కడా వ్యతిరేకించలేదని, పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు నాలుగు వేల ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని బేరసారాలు చెయ్యడం దుర్మార్గమన్నారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ నాయకులు పి.ఎస్ నారాయణ, పెద్దిరెడ్ల సత్యనారాయణ, రెడ్డి బోడకొండ, బొబ్బిలి శ్రీనివాస రావు, రామయ్య, అనిల్, సిఐటియు, జిల్లా అధ్యక్షులు శేషు బాబ్జి, నగర అధ్యక్షులు పలివెల వీర బాబు, మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమల్లె పద్మ, నార్ల ఈశ్వరి, సిహెచ్ విజయ్ కుమార్, టిఎన్టియుసి గంగాధర్, పరశురాం, కర్రీ రామోజీరావు, పెద్ద, సత్తిబాబు, ఐఎఫ్‌టియు, గుబ్బల ఆదినారా యణ, రఘువులు, చిట్టి అబ్బాయి, బొబ్బిలి రాజేష్, ఐఎన్‌టియుసి నాయకులు శివ, తాతబ్బాయి, సూరిబాబు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పూలే విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు

కలెక్టర్ , రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ లకు డిడిని అందజేస్తున్న డాక్టర్ ఎన్ సుగుణ రెడ్డి

టర్కీ భూకంపం బాధితులకు 'ఆదిత్య' రూ.40 లక్షల సాయం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రఖ్యాత అంతర్జాతీయ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి టర్కీ భూకంపం వంటి ప్రకృతి వైపరీత్య బాధితు లకు ఆదిత్య విద్యా సంస్థల విద్యార్థులు సమకూర్చిన రూ.40 లక్షల విరాళాల డిడిని శని వారం కాకినాడ రెడ్ క్రాస్ జిల్లా శాఖ అధ్య క్షులు, కలెక్టర్ కృతికా శుక్లాకు అందజేశారు. ఈ విరాళాన్ని త్వరలోనే రెడ్ క్రాస్ ఎపి శాఖ అధ్య క్షులు, గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కి అందజే యనున్నట్టు కలెక్టర్ కృతికా శుక్లా తెలియజేశారు.

ఇంతటి భూరి విరాళాన్ని రెడ్ క్రాస్‌కు అందచేస్తున్న ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, ఆదిత్య విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ ఎన్. సుగుణారెడ్డిలను కలెక్టర్ కృతికా శుక్లా, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వై.డి. రామారావులు అభినందించారు.

5న చలో ఢిల్లీ విజయవంతానికి పిలుపు

పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

ఏప్రిల్ 5వ తేదీన చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో సుందరయ్య భవనం నుంచి మెయిన్ రోడ్డు జగన్నాధపురం మీదుగా అంబేద్కర్ భవనం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని జండా ఊపి సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షురాలు జి బేబీ రాణి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గం ప్రజానీకం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ఒకటి ఒకటిగా ప్రైవేటు వ్యక్తులకు అమ్మేసే పని కేంద్రం చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులు అప్పుల పాలు అయ్యే విధంగా మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. పెట్రోలు డీజిల్ గ్యాస్ వంటి ధరలు రోజురోజుకు పెంచుకుంటూ పోతూ ప్రజల నడ్డి విరిచే పని చేస్తుందన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులందరికీ కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఉండాలని కనీస పెన్షన్ పదివేల రూపాయలు ఉండాలని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ని పునరుద్ధరణ చేయాలని కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలని పటిష్టంగా అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యవసర వస్తువులు ప్రజలకు అందించాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 5వ తారీఖున ఢిల్లీలో జరిగే ధర్నాను ప్రజలు కార్మికులు ఆదరించి మద్దతు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎంవి రమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ పద్మ, సిఐటియు కాకినాడ నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, కాకినాడ నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రమణమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ ఈశ్వరి, భారతి ఉమా, రవి, పరిశ్రమల కార్మికులు డి సత్యనారాయణ, బలరాం, బాబులు, సూర్యారావు, కుమారస్వామి, చిట్టిబాబు, ఎన్ సత్య, రాణి పాల్గొన్నారు. **పిఠాపురంలో** ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల ప్రచారంచేసి స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.చిన్నా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.సత్యనారాయణ, కరణం విశ్వనాథం, జి వీరబాబు, పెద్దింటి కృప, ఎస్ సత్తిబాబు,జి నేరియ్యా,డి నాగేశ్వరరావు,ఆర్ సత్తిబాబు,వి సూర్యనారాయణ, అర్జున్ రావు బి అప్పారావు, శ్రీను ,రాంబాబు పాల్గొన్నారు. **సామర్లకోట** కార్మికుల సమస్యలపై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సామర్లకోట పట్టణ అధ్యక్షులు పెనుపోతుల సత్తిబాబు, మాదబత్తుల సురేష్, కస్ప వీరబాబు, ఎలుగుబంటి శ్రీనివాసరావు, యర్రం శెట్టి శ్రీనివాస్, సలీమ్ బాషా, సీఐటీయూ నాయకులు బాలం సత్తిబాబు పాల్గొన్నారు. **కాజులూరు** మండలం దుగ్గుదూరు కోలంక పల్లిపాలెం కాజులూరు గ్రామల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ ఈ నెల 5వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయ వంతం చేయాలని ఎపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వల్లు రాజబాబు, అల్లాడి నరసింహ మూర్తి, నామా చంద్రరావు, నామ వెంకన్న. నందికొళ్ళ సత్తిబాబు, యాళ్ల కష్ణ, కనకాల నరసింహమూర్తి ఏళ్ల సూరిబాబు, కౌలు రైతులు పాల్గొన్నారు. **కరపలో** ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకొనుటకు ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉపాధి కూలీలు తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు కె ఎస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం ఆటో జాత కొంగోడు గొర్రిపూడి వేముల వాడ. వాకాడ గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నేరేడుమిల్లి త్రిమూర్తులు చోడిశెట్టి కష్ణ శ్రీనివాసరావు, పొట్లకాయల కృష్ణ, మాత రామకృష్ణ పాల్గొన్నారు.

కాకినాడలో బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న బేబీరాణి

కోరంగిలో మహిళా మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి- తాళ్ళరేవు

తాళ్ళరేవు మండలం కోరంగి జిఎంసి బాలయోగి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేయూత మహిళ మార్ట్‌ను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ శనివారం ప్రారంభించారు. ప్రతి మహిళ నుంచి రూ.200ల వాటా దనంగా స్వీకరించి 22,000 మంది మహిళల నుంచి రూ.44 లక్షల మూలదనంతో ఈ మహిళా మార్ట్ ఏర్పాటు చేసినట్లు డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి తెలిపారు. వైయస్సార్ క్రాంతిపథంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు కిరాణా షాపులు, పశువుల కొనుగోలు వంటి వ్యాపారా లకు దీటుగా మహిళలు మరింత అభివద్ధి చెందేలా ప్రభుత్వం చేయూత మహిళ మార్ట్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిన పిఅండ్‌జి, హెచ్‌యుఎల్ వంటి సంస్థలతో పాటు రిలయన్స్ ద్వారా ప్రత్యేక ధరలకు కిరాణా, పప్పు దినుసులు, ఇతర వస్తువులు సరసమైన ధరలకు ఇక్కడ లభిస్తాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ రూ.50 వేలతో కిరాణా సరుకులు కొని బోణీ చేశారు. ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, ఎంపిడిఒ ఎం.అనుపమ, ఎపిఎం సన్యా సిరావు, డిపిఎం బాబురావు, విబిఆర్ రాయ్, ధర్మేంద్ర, భరత్, మహిళా సంఘాల యానిమేటర్లు, ఎస్.హెచ్.జి. సభ్యులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌లో బోణి చేస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్. కలెక్టర్ కృతికా శుక్లా

'ఆదిత్య'కు గ్రీన్ ర్యాంకింగ్స్' సర్వేలో ఎ ప్లస్ ర్యాంక్

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం, సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో జరిగిన గ్రీన్ ఇండియా ర్యాంకింగ్స్ 2023 సర్వేలో సస్టెయినబుల్ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ ఇండియా ర్యాంకింగ్స్ 2023లో అత్యుతమ కళాశాల గా గ్రేడ్ ఎ ప్లస్, ఇనిస్టిట్యూషన్ బ్యాండ్ / కేటగిరిలో డైమండ్ కేటగిరి సాధించిందని ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఎనర్జీ కన్జర్వేషన్, సోలార్ ఎనర్జీ, రీసెర్చ్ అవుట్ కమ్, కళాశాల సాధించిన నాక్, ఎన్‌బిఎ, ఇతర ర్యాంకింగ్స్, అధ్యాపకుల మెరిట్ ఆధారంగా దేశవ్యాప్తంగా జరిగిన సర్వేలో అత్యుతమ కళాశాలలో ఒకటిగా నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్, విభాగాధిపతులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని అభినందించారు.

శృంగార వల్లభ స్వామి ఆలయానికి రూ 4,26 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శ్రీ శంగార వల్లభ స్వామి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారని ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. నివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 3,68,130, అన్నదాన విరాళాల ద్వారా రూ 45,112,కేశఖండన ద్వారా రూ 13,250 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం,మధ్యాహ్నం మహ అన్నదానం నిర్వహించి, మజ్జిగ పంపిణీ చేశామన్నారు. అర్చకులు, ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్,ఆలయ సిబ్బంది కష్ణ, మోహన్ రావు, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్,గ్రామస్తులు సేవలు అందించారన్నారు.

అన్నదానానికి రూ 70 వేలు విరాళం

శ్రీ శంగార వల్లభ స్వామి ఆలయంలో అన్నదానానికి విరాళంగా రూ 70 వేలు విరాళంగా జగ్గంపేటకు చెందిన ఎలమాటి శ్రీనివాస్, లక్ష్మీ సూర్య కళలు శనివారం ఇఒ పులి నారాయణమూర్తికి అందజేశారు.

కార్టూ'నిజం'

బడ్జెట్ లో ఉపాధి కల్పన, అభివృద్ధికి ప్రాధాన్యత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జి

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమంతో పాటు ఉపాధి కల్పన, అభివృద్ధికి ప్రాధాన్యత ఉండాలని ఉభయగోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక యుటిఎఫ్ హెూంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు (ఆర్.వి.ఎన్.) స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ - 2023 అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కెవివి నగేష్ అధ్యక్ష తన జరిగిన ఈ సదస్సులో సాబ్జీ ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. రూ.2,79,279. 27 కోట్ల ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో నికర ఆదాయం రూ.2 లక్షల 20 వేల కోట్లు మాత్రమే ఉంటుందన్నారు. కేటాయించిన పద్దులకు కూడా వాస్తవ ఖర్చు పరిశీలిస్తే చాలా తక్కువగా ఉంటుందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం గణనీయంగా ఉన్నట్లు కనపడుతుందని, మెజారిటీ ప్రజలు కనీస వేతనాలు లేక, పూర్తి స్థాయిలో ఉపాధి దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, గహ వసతి రంగాలకు తగిన నిధులు కేటాయించాలన్నారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఐ. ప్రసాదరావులు మాట్లాడుతూ మేధావులు, విద్యావంతులు బడ్జెట్‌ను పరిశీలించి ప్రజల తరపున స్పందించాలన్నారు. ఈ సదస్సులో ఆర్. జయప్రకాష్, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

ఘనంగా 'ఆదిత్య' వార్షికోత్సవం

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం ఆదిత్య స్కూల్, ప్రథమ వార్షికోత్సవ వేడుక "ఫీస్టా"ను శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గం వై.యస్.ఆర్. సి.పి కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్. తులసి మంగతాయారు మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్. కనకాల మహాలక్ష్మి, వి.శివకష్ణ (పెద్దాపురం చారిత్రక గాథల పుస్తక రచయిత), జ్యోతి ప్రజ్వలనతో ప్రారం భించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, ఆధ్వర్యంలో కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. విద్యార్థుల ప్రదర్శనలు, హాస్యపు నాటకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థి, విద్యార్థినులు చేసిన "పిరమిడ్" విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "విద్య అనేది ఒత్తిడి లేకుండా శ్రద్ధతో చదివితే ఒక మంచి స్థానానికి చేరుకుంటారని' ఒక సందేశాత్మక ప్రదర్శనతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు అతిథులు మీదుగా బహుమతులను అందజేశారు. విద్యార్థులు పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా సజనాత్మకతతో కూడిన సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని దవులూరి దొరబాబు అన్నారు కార్యక్రమం అనంతరం హెచ్‌ఎం డి.శ్రీనివాసరావు, మాట్లాడుతూ విద్యార్థు లకు విలువలతో కూడిన విద్యను అందించడంలో ఆదిత్య సంస్థ, ఉపాధ్యాయ సిబ్బంది ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఉప ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణకాంతి మాట్లాడుతూ వార్షికోత్సవాన్ని ఘనవిజయం చేసిన తల్లి దండ్రులు, అతిధులకు ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులను అభినందించారు.


వార్షికోత్సవంలో అతిథులు, ప్రజాప్రతినిధులతో ఆదిత్య శేషారెడ్డి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

కాకినాడ - జొన్నాడ ఆర్ అండ్ బి రోడ్డుపై మండలంలోని కొత్తూరు సెంటర్ సమీపంలో కోళ్ల ఫారం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కౌలు రైతు మృతి చెందారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలివి.. గుమ్మిలేరుకు చెందిన కౌలు రైతు బుంగ పూసియ్య (52) ద్విచక్ర వాహనంపై కొత్తూరు సెంటర్లో గల పురుగు మందుల దుకాణానికి వస్తున్నారు. ఇంతలో అతనిని వ్యాన్ ఢీ కొనడంతో తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం యల్లమిల్లి గ్రామంలో శనివారం రైతు భరోసా కేంద్రం వద్ద మార్క్ ఫెడ్ వారి శనగలు కొనుగోలు కేంద్రం రబీ-22-23 సీజన్ గాను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటి బాబు మాట్లాడుతూ రైతుకు తాము పండించిన పంటలకు మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, కావున రైతులు దళారుల వద్ద మోసపోవద్దని, కావున రైతు సోదరులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీపీ చలగళ్ళ దొరబాబు మాట్లాడుతూ శనగలు క్వింటాల్ కు రూ. 5,335 అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ అధికారి మంజుల, ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, జెడ్పీటీసీ పరిమి వెంకటలక్ష్మి, మంగతాయారు బాబు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పోకల వెంకట్రావు, కందుల చిట్టిబాబు, కేలిని బాబీ, అడబాల రామానాయులు, జాస్తి వసంత్, కోన గంగాధర్, ఉండవల్లి జెమ్స్, తాళ్లూరి మధు కుమార్, ఎమ్ పిడిఒ వెంకట్రామన్, మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి, ఉద్యాన సహాయకులు కె ఉదయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు చరమగీతం పాడండి

మాజీ మంత్రి యనమల రామకృష్ణ

ప్రజాశక్తి - కోటనందూరు

జగన్ పాలనకు చరమ గీతం పాడాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం రాత్రి కోటనందూరు మండల నాయకులు, కార్యకర్తలు అంకమ్మ రెడ్డి రమేష్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ జగన్ పరిపాలన అంతా దోచుకో దాచుకో అనే నినాదంతోనే సాగుతుందని రాష్ట్రంలో సహజ వనరులను పిండేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి ఏమి జరగలేదని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. జగన్ పాలనలో ఎస్సీ, బీసీ వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు. తుని నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ యనమల దివ్య, యనమల కృష్ణుడు, గాడి రాజబాబు, షేక్ నవాజ్ జానీ, ఉన్నిసా, అంకంరెడ్డి బుల్లిబాబు, లెక్కల భాస్కర్ పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే యువతకు ఉపాధి కల్పన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభించాయని, ప్రస్తుత నిరుద్యోగ యువత తీవ్రంగా కలత చెందుతోందని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఎంఓయూల వల్లే జగన్ ప్రభుత్వం కొత్తగా ఎంఓయూలు చేసినట్లుగా తిరిగి చూపిస్తోందన్నారు. కియా సంస్థే ఇందుకు ఉదాహరణ. జాబ్ క్యాలెండర్ చెప్పి ఒక్క ఉద్యోగం కల్పించలేదని. బ్రాండ్ పేరుతో, మాంసం విక్రయ కేంద్రాల్లో తప్ప ఎక్కడా యువతకు అవకాశాలు కల్పించలేదన్నారు. కాకినాడ నగర మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశాఖలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సు ఒప్పందాలు మోసగించడానికేనన్నారు. అల్లుమల్లు విజయకుమార్, కొల్లాబత్తుల అప్పారావు పాల్గొన్నారు.

గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పి. వేమవరంలో శనివారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎలిశెట్టి నరేష్, అత్తిలి రాంబాబు, మాజీ సర్పంచ్ ఎలిశెట్టి భీమన్నదొర, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మూడు దఫాలుగా రూ.32 కోట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలంలోని మహిళా సంఘాలకు మూడు దఫాలుగా ఇప్పటి వరకూ రూ.32 కోట్లు అందజేసినట్లు ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ తెలిపారు. కోరంగిలో ఎంపీపీ రాయుడు సునీత అధ్యక్షతన జరిగిన ఆసరా సభలో ఎంఎల్ఎ మాట్లాడారు. మండలంలో 1485 మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించిన రూ. 11 కోట్ల 24 లక్షల చెక్కును ఈ సందర్భంగా మహిళా సంఘాలకు అందజేశారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను ఆసరాగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీరమణి, జడ్పీటీసీ దొమ్మేటి సాగర్, వైస్ ఎంపీపీలు కోనవరపు లలిత, ధూళిపూడి నాగేంద్రప్రసాద్, సర్పంచులు, టిల్లపూడి నాగేశ్వరరావు, వైకాపా రాష్ట్ర నాయకులు కుడిపూడి శివన్నారాయణ, రాయుడు గంగాధర్, కాదా గోవింద్ కుమార్, గ్రామ సర్పంచ్ పెయ్యల మంగేష్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు దండుప్రోలు నూక రత్నం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - పెద్దాపురం

డ్వాక్రా మహిళలకు జగనన్న ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. స్థానిక నాగమ్మపేట వీరాంజనేయ సెంటర్లో సోమరాజు- వీరజా కళ్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, లిక్కల విజయ్ రాజశేఖర్, ఆర్ల్ వీరరాఘవ, యండమూరి విజయ లక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మెప్మా సీఏం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

కూలిపోయిన కన్వేయర్ ..... (ఇన్‌సెట్‌లో) జగన్నాధరావు మృతదేహం

రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంతో...

కార్మికుని మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం స్థానిక దరియాలతిప్ప గాయత్రి రైస్‌మిల్ యాజమాన్యం నిర్లక్ష్యంతో శనివారం దరియాలతిప్ప గ్రామానికి చెందిన కార్మికుడు కోరంకి జగన్నాధరావు (47) మృతి చెందారు. జగన్నాధరావు వృత్తిరీత్యా అదే రైస్ మిల్లులో లారీ క్లీనర్‌గా పని చేస్తున్నారు. శనివారం ఉదయం యథావిధిగా విధులకు హాజరవగా రైస్ మిల్లు యాజమాన్యం ఆదేశాలతో తన క్లీనర్ పని కాక బియ్యం బస్తాల కన్వేయర్ బెల్టును విప్పాలని యాజమాన్యం చెప్పింది. బెల్టును విప్పుతుండగా ఒక్కసారిగా కన్వేయర్ అతడి మీద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కార్మికులు హుటా హుటిన యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శేరు నూకరాజు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జగన్నాధరావు కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

కార్మికుడు జగన్నాధరావు కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని, భార్య ధనలక్ష్మికి అదే రైస్ మిల్లులో పని కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. గాయత్రి రైస్ మిల్లు యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.

నీటిని పొదుపుగా వాడాలి

సకల జీవకోటికి నీరే ప్రాణాధారం అని అటువంటి నీటిని పొదుపుగా వాడాలని రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కెవిడి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. యానాం దరియాలతిప్ప గ్రామంలో స్థానిక డాక్టర్ కెఆర్ నారాయణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నీటి సంరక్షణ పై విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా హెచ్ఎం పద్మశ్రీ యానాం ఉపాధ్యక్షుడు కాశీ జనార్ధనరావు జెవివి సైన్స్ క్యాలెండర్లను అందజేశారు.

గ్రీన్ ఎర్త్ - క్లీన్ ఎర్త్ పై అవగాహన ర్యాలీ

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు గ్రీన్ ఎర్త్ క్లీన్ ఎర్త్ అనే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయదీప్ ఆధ్వర్యంలో కనకాల పేటలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఎర్త్ క్లీన్ ఎర్త్ పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం కనకాలపేట గ్రామ పెద్దల ఇండ్లల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ గణేషన్, ప్రిన్సిపాల్ పి.వేలాయుధం, హెచ్ఓడి చంద్రశేఖరన్, వివిఎల్ పి రాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్షన్.. అటెన్షన్.. గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు కార్మికులు, కర్షకులు ముక్తకంఠంతో నినదించేందుకు సమాయత్తం అవుతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న విషయం విదితమే. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చింది. మరో వైపు దేశంలో అత్యధిక శాతం మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని ఎండగట్టి అన్నం పెడుతున్న అన్నదాతల కడుపు కొట్టేందుకు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చేందుకు ప్రయత్నించిన విషయం విదితమే. ఢిల్లీ వీధుల్లో రైతులు నిర్వహించిన సుదీర్ఘ పోరాటం కేంద్ర ప్రభుత్వాన్ని నిలువరించి ప్రజాతంత్ర శక్తులకు స్ఫూర్తిని నింపింది. మరోవైపు అధిక ధరల మోత మోగిస్తోంది. కార్పొరేట్‌లకు ఊడిగం చేస్తూ ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తోంది. ఈ నేపథ్యంలో కార్మికులు, కర్షకులు మరోసారి సమరశంఖారావం పూరించారు. ఈ నెల 5న తలపెట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. గత కొన్ని రోజులుగా కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు నిర్వహించిన ప్రచార కార్యక్రామలు, గ్రూపు మీటింగ్‌లు రైతులను, కార్మికులను పోరాటం వైపు నడిపిస్తున్నాయి.

టెన్షన్... టెన్షన్..

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలో గతేడాది ఫలితాలు తలకిందుల వడంతో ఉపాధ్యాయులలోనూ టెన్షన్ వాతావరణం నెలకొంది. కొన్ని రోజులుగా నిర్వహించిన డైలీ, వీక్లీ టెస్ట్‌లు మంచి ఫలితాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విధంగా విద్యాశాఖ అమలు చేసిన 'టాప్' ప్రోగ్రాం, ఆల్ ఇన్ ఒన్ పుస్తకాల పంపిణీ విద్యార్థుల అధ్యయనానికి కొంత తోడ్పాటు ఇచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్లను పర్యటించి విద్యార్థుల దుస్తులు సరిగా లేవని, పుస్తకాలకు అట్టలు సరిగా లేవంటూ చర్యలకు దిగిన విషయం విధితమే. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయటంలో శ్రద్ధ చూపని ప్రభుత్వం కుంటి సాకులు చూపిస్తూ ఉపాధ్యాయులపై చర్యలకు దిగటం కక్ష సాధింపు చర్యలేనని ఉపాధ్యాయ సంఘాలు మండిపడ్డాయి. కరోనా కారణంగా అమలు చేసిన లాక్‌డౌన్ ప్రభవం విద్యావ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ఉమ్మడి ప్రయత్నం జరిగింది. ఏదేమైనా ఈ ఏడాది ఆశాజనకమైన ఫలితాలు వస్తాయనే ఆకాంక్ష సర్వత్రా వ్యక్తమవుతోంది.

కోనసీమ అల్లర్ల ఘటనలో కేసుల రద్దుపై భిన్నాభిప్రాయం

జిల్లాల పునర్విభజన అనతరం కోనసీమ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు ఖరారు చేసింది. ప్రజల మనోభావాలను అడ్డంపెట్టుకుని కేంద్రంలోని బిజెపి రాజకీయంగా ఉపయోగించుకునేందుకు చేసిన ప్రయత్నంలో ఆప్రాంతంలో అల్లర్లు పెచ్చరిల్లాయి. సామాన్య ప్రజలు భయభ్రాంతు లకు గురవ్వటంతో పాటు ప్రశాంతంగా ఉండే కోనసీమలో జరిగిన హింస రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఎట్టకేలకు కోనసీమ జిల్లాకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు ఖరారు చేసిన ప్రభుత్వం దొడ్డి దారిన అల్లర్లకు కారకులైన వారిని రక్షించే పనిలో పడిందనే అభిప్రాయం అన్ని వర్గాల్లోనూ వ్యక్తమవుతోంది. హింసకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత నుంచి పాలక ప్రభుత్వాలు తప్పుకోవటమే కాకుండా రాజకీయంగా లబ్ధిపొందేందుకు అవకాశవాద నిర్ణయాలు చేయటం ఆందోళన కల్గిస్తోంది. జిల్లాలో దళితులపై వరుస దాడులు జరుగుతున్న ఈ తరుణంలో ఇటువంటి నిర్ణయంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి

అధికార పార్టీలో అ'టెన్షన్'

వై నాట్ 175 అంటూ నిన్న మొన్నటి వరకూ ప్రకటనలు గుప్పించిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులలోనూ ఆ పార్టీ అధినాయత్వంలోనూ టెన్షన్ మొదలైనట్లు స్పష్టమవుతోంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఫలితాలలో ఓటమి నుంచి తేరుకోకముందే స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమే దీనికి కారణమని తెలుస్తోంది. దీంతో క్రమశిక్షణా చర్యల పేరుతో నలుగురు ఎంఎల్‌ఏలను సస్పెండ్ చేసిన విషయం విధితమే. తాజాగా ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి జగన్ రాజధానిలో ప్రజాప్రతి నిధులతో సమీక్షా సమావేశం నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు తలరి వెళ్తున్నారు. ఢిల్లీ వెళ్లి వచ్చిన తమ అధినేత ఎటువంటి నిర్ణయాలు ప్రకటిస్తారో అనే ఆందోళన వెంటాడుతోంది. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వెనుకబడిన ఎంఎల్‌ఏలకు, ప్రజాదారణ కోల్పోయిన వారిన జాబితాను పక్కన పెడతారనే ప్రచారం జరగటంతో ఈ సమీక్షా సమావేశానికి మరింత ప్రాధానత్య సంతరించుకుంది.

సంపూర్ణ ఆహారంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సంపూర్ణ ఆహారం ద్వారానే శారీరక ఆరోగ్యం,మానసిక వికాసం సిద్ధిస్తుందని, ప్రతి విద్యార్థి సంపూర్ణ ఆహారాన్ని అందించే ఆహార పదార్థాలపై అవగాహన పెంచుకోవాలని పెద్దాపురం ఐసిడిఎస్ ఎసిడిపిఒ ఎ.జ్యోతి అన్నారు. శనివారం పెద్దాపురం మండలం ఆర్.బి పట్నం జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు రాగులు, సజ్జలు, సామలు, అరికెలు, జొన్నలు, మునగాకుల ప్రయోజనాలను వివరించారు. చిరు ధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థా లను పంపిణీ చేశారు. సదస్సులో హెచ్ఎం చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వై జర్ టీవీ రమణమ్మ, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో ఈ నెల మూడో తారీకు నుంచి ప్రారంభమవుతున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ కెహెచ్ నాయక్ తెలిపారు. మొత్తం 521 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగలరని తెలుగు మీడియం 341 మంది ఇంగ్లీష్ మీడియం 180 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. గండేపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో 160 మంది, మల్లేపల్లి 147 మంది, తాళ్లూరు 175 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు దీనికి సంబంధించి రెవెన్యూ, వైద్య సిబ్బంది, పోలీస్ శాఖ అందుబాటులో ఉంటారన్నారు మూడో తేదీ నుండి 15 వరకు ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

శంకుస్థాపన చేస్తున్న చైర్పర్సన్ మంగతాయారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 20 వ వార్డు పరిధిలోని తలుపులమ్మ వీవర్స్ కాలనీలో 14 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివద్ధి పనులకు శనివారం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, విడ దాసరి రాజా, నీలంశెట్టి అమ్మాజీ, యండమూరి విజయలక్ష్మి, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, మున్సిపల్ డిఇఇ ఆది నారాయణ రావు, వైసిపి నాయకులు చింతా శ్రీనివాసరావు, పండు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలి

ప్రజాశక్తి సామర్లకోట

స్థానిక టీటీడీసీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ పెద్దాపురం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం ఎండి అధికారి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాతాడ నవీన్ రాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు సమస్యలు వస్తే అటు యాజమాన్యాలు ఇటు ప్రభుత్వం కూడా పట్టించు కోకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వచ్చే వరకూ పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర, జిల్లా నాయకులు మున్నీ, వి.నానాజీ, ఎం.త్రినాధ్, సత్య, లోవరాజు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పెద్దాపురం నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా ఎస్ ఎల్ రెడ్డి, బొడ్డు రామారావు, గౌరవ అధ్యక్షులుగా అలమండ రంగనాథ స్వామి (రమేష్), ఉపాధ్యక్షులుగా మంచె సత్తిరాజు, సిద్దు సహాయ కార్యదర్శులుగా అశోక్, వీరబాబు కోశాధికారిగా ఆనంద్, సభ్యులు కే భాస్కర చౌదరి, ఆర్ రాజేంద్రప్రసాద్, జి రవిబాబు,అలమండ ప్రసాద్, ఈశ్వరరావు,కోటి, అప్పర, బాలు లు ఎన్నికయ్యారు.

మూలపేటలో అన్నదానం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

మూలపేట గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పారిశ్రామికవేత్త ఎం. అఖిల్ ఆధ్వ ర్యంలో శనివారం భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎం అఖిల్

ప్రయాణికులకు తాగునీరు ఏర్పాటు

ప్రజాశక్తి - సామర్లకోట

శ్రీభీమేశ్వర సేవా స్వచంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో కూలింగ్ వాటర్ టిన్‌లను ఏర్పాటు చేశారు. సంఘ అధ్యక్షులు చంద్రు బలరాం మాట్లాడుతూ ప్రతీ ఏటా వేసవిలో కాంప్లెక్స్‌లో ప్రయాణికుల కోసం కూలింగ్ వాటర్‌టిన్‌లు ఏర్పాటు చేశామన్నారు.

మంచినీటిని అందజేస్తున్న బలరాం

లక్ష్యాన్ని చేరాలంటే త్యాగాలకు సిద్ధపడాలి

పైడా వావ్ టూ కే 23 కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు ఉమేష్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతి విద్యార్థి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే కొన్ని త్యాగాలకు సిద్ధపడాలని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు, 7 సార్లు ప్రపంచంలోని వివిధ ఖండాలలో అత్యంత ఎత్తైన పర్వతాలను అధిరోహించిన పర్వతారోహకుడు ఉమేష్ ఆచంట అన్నారు. పైడా విద్యాసంస్థల్లో ప్రారంభమైన వావ్ టూకే 23 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని చేరేందుకు కొన్ని త్యాగాలకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు.

సభలో మాట్లాడుతున్న అంతర్జాతీయ క్రీడాకారుడు ఉమేష్.

మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికి తనయొక్క ఆసక్తిని గుర్తించి తనతల్లి ముక్కుపుడక తాకట్టు పెట్టి డబ్బులు సమకూర్చితే తాను ఈ స్థితికి చేరుకున్నానని తన బాల్యాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించినపుడు కలిగిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్ ఉమేష్‌ను దుశ్శాలువా, జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, డిప్లొమా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీన్ వీరభద్రరావు, డిడి. రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్‌లు సూర్య ప్రకాష్, కేశవరావు, ఎస్‌విఎన్. సురేష్ కుమార్, పీడీ శ్రీనివాస్, శాంతి, సుమ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిప్పిస్తానని మోసం

న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్‌కు రైతుల వినతి

ప్రజాశక్తి - కాకినాడ

పట్టాలిప్పిస్తానని రెండు వందల మంది రైతులను మోసం చేసిన సాకా కష్ణారావుపై చర్యలు కోరుతూ జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్‌కు శనివారం వినతిపత్రం అందజేవారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్నా భూమికి హక్కులు కల్పించి పట్టాలు ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన వ్యక్తి సుమారు 200 మంది రైతులు వద్ద రూ.20 వేల నుండి 30 వేల వరకు వసూలు చేశాడని తెలిపారు. ఆ సొమ్ముతో ఆ భూమి తన పేరు మీద, తన స్నేహితుడు మునిగేరు మదన్ మోహన్ పేరు మీద పట్టాలు పొంది సాకా కృష్ణారావు పట్టాదారు పాస్ పుస్తకం టైటిల్ డీడ్ వంటి రెవెన్యూ హక్కులు పొందాడని తెలిపారు. తోటి రైతులను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పభుత్వ అధికారులు స్పందించి తక్షణ విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 1950సంవత్సరం నుండి తమ ఆధీనంలో ఉన్న భూమిని సాగుచేసుకొంటూ తమ పూర్వీకులు కుటుంబ పోషణ సాగిస్తున్నారని అదే బాటలో తాము కూడా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మర్రిపాక గ్రామానికి చెందిన రైతులు

ప్రభుత్వ సంక్షేమ పథకాల బాధ్యత గృహ సారథులదే

ప్రజాశక్తి- కరప

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించే బాధ్యత గృహ సారథులదేనని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. నడకుదురు గ్రామంలో వెలమ కళ్యాణ మండపంలో శనివారం గృహసారథుల శిక్షణకార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకి శ్రీ లక్ష్మీ సత్తిబాబు అధ్యక్షత వహించగా, జడ్పిటిసి వై సుబ్బారావు, సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు రొక్కాల గనిరాజు మండల వైసిపి అధ్యక్షులు చింత ఈశ్వరరావు, నడకుదురు గ్రామ సర్పంచ్ దేగల లలిత కుమారి , ఆశాజ్యోతి, నాయకులు సవిలే రాజేష్, కష్ణార్జునరావ్, పైల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

పది పరీక్షలు ఈ నెల 3న జరగనున్న నేపథ్యంలో జొన్నాడ జెడ్‌పి హైస్కూల్లో పలువురు దాతలు సమకూర్చిన పరీక్షా సామగ్రిని ఉపసర్పంచ్ నాంద్ర నాగ మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తాడి ఆదిత్య రెడ్డి, వైసిపి నాయకులు గొలుగూరి బుచ్చిరెడ్డి, కట్టా సత్య ప్రసాద్ లు శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు తాడి శ్యాం సుందర్రెడ్డి, అవిడి శ్రీనివాస్, ద్వారంపూడి ఇంద్రారెడ్డి, చిట్టిబాబు, సత్తి రామారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలోని దంగేరు జెడ్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలను ప్రొఫెసర్ డాక్టర్ కెవియెస్‌జి.మురళీకృష్ణ వివరించారు.

తాగునీటిని వృథా చేయొద్దు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

భావితరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటిని వృథా చేయొద్దని ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి సూచించారు.తాగునీటి వినియోగంపై శనివారం విలసవిల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అధ్యక్షతన జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో అమలాపురం కోఆర్డినేటర్ ఎం.రమేష్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ కె.సురేష్, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

జ్యాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్

ప్రజాశక్తి -మండపేట

ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల్ని నిలువునా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. **కొత్తపేట** వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారిందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు విమర్శించారు. వాడపాలెం పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన సిఎం జగన్ నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి అమలాపురం పార్లమెంట్ యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, జిల్లా కార్యదర్శి మాసబత్తుల ఆనందరావు, రావులపాలెం మండల యువత అధ్యక్షులు మేడపాటి కాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సెంటర్ లో మండల రైస్ మిల్లర్లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం తహశీల్దార్ వెంకటేశ్వరి ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. తహశీల్దార్ వెంకటేశ్వరి సూచనల మేరకు మండలంలోని రైస్ మిల్లర్ లు అందరూ కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వేసవి అన్ని రోజులు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని రైస్ మిల్లర్, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు దోనిపాటి బాలమ్మ, మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'పోషణ్ పక్వాడ్'తో ఆరోగ్య సంరక్షణ

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషణ్ పక్వాడ్ తో ఆరోగ్య రక్షణ లభిస్తుందని కపిలేశ్వరపురం ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. పెదపళ్లలో శనివారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. **కొత్తపేట** గర్భిణులు పౌష్టి కాహారాన్ని తీసుకోవాలని ఎంపిపి మార్గన గంగాధర రావు, సర్పంచ్ బూసి విజయలక్ష్మి తదితరులు అన్నారు. గర్భిణులకు సామూహిక సీమమంతం కార్యక్రమాన్ని సిడిపిఒ అధ్యక్షత నిర్వహించారు.

డాక్టర్ యర్రంశెట్టికి అభినందనలు

ప్రజాశక్తి -మామిడికుదురు

దీప్తి డిగ్రీ కళాశాల ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్యప్రసాద్‌కు 2023 ఉత్తమ విభాగాధిపతి అవార్డుకు ఎంపికైనట్లు బెంగళూరుకు చెందిన ఐఎన్ఎస్‌సి ఇంటర్నేషనల్ స్కాలర్స్ సంస్థ నుంచి ఆయనకు శనివారం మెయిల్ అందినట్ల చెప్పారు. ఆయన ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ డివివి.సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు

ప్రజాశక్తి -కొత్తపేట

రాష్ట్ర ప్రభుత్వం పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కొరకు ప్రైవేటు పాఠశాలల్లో 1 వ తరగతిలో 25 శాతం సీట్లు ఉచితముగా పొందుటకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాసం కల్పించినదని ఎంఇఒ ఎం.హరి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యజేశారు. అర్హులైన అభ్యర్థులు డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యూ. సంబంధిత సచివాలయం ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు.

ఆర్‌బికె నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో నిర్మిస్తున్న ఆర్‌బికెను గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజరాజేశ్వరి, మండల జెఇ నాగేశ్వరరావులు శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ 90 శాతం ఎన్‌ఆర్‌ఇజిఎస్, 10 శాతం అగ్రికల్చర్ డిపార్ట్మెంట్స నిధులు రూ.21.80 లక్షలతో ఆర్‌బికెను నిర్మిస్తున్నామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూరి చేసి రైతుల సేవల కోసం అందుబాటులో తీసుకొస్తామన్నారు.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజమహేంద్రవరం వారి కోర్టులో

O.S.No. 1018/2022

Between:

మునిని వేంకటేశ్వరరావు ...వాది

మరియు

ప్రత్తి లక్ష్మి మరియు ఇద్దరు **...ప్రతివాదులు**

1) ప్రత్తి లక్ష్మి, భర్త: వీరభద్రరావు, హిందూ, వయస్సు 38 సంIIలు, డో.నెం. 4-43, దివాన్‌చెరువు, రాజానగరం మండలం, తూIIగోIIజిల్లా.

2) నిమ్మల సత్యనారాయణ, తండ్రి: వీర్రాజు, హిందూ, వయస్సు 60 సంIIలు, డో.నెం. 4-120-2, దివాన్‌చెరువు, రాజానగరం మండలం, తూIIగోIIజిల్లా.

పై దావా గ్రంధములో 1,2 ప్రతివాదులు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం **ది.17-04-2023వ తేదీన ఉదయం గంII 10:30 నిIIలకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను.** అలా హాజరు కాని ఎడల శ్రీ కోర్టు వారు 1,2 ప్రతివాదుల పరోక్షమున తీర్పు చెప్పెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ తవ్వల వీరేంద్రనాథ్

రాజమండ్రి, వాది తరుపు అడ్వకేట్, 01-4-23. రాజమండ్రి. సెల్: 98482 48060

CHANGE OF NAME

I, NERELLA VENKATA RANGAIAH GUPTA, S/o. Nerella China Venkata Subbaiah, aged 68 years, D.No. 74-11-10, Prakash Nagar, Danavaipeta, Rajamahendravaram Urban, E.G. District, A.P., I have changed my name from **NERELLA VENKATA RANGAIAH** (Old name) to **NERELLA VENKATA RANGAIAH GUPTA** (New name). Hence after all my documents and correspondence will be continue with my new name **NERELLA VENKATA RANGAIAH GUPTA.**

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం. 2/2022

బిట్వీన్:

మజ్జి నాగమణి వగైరా **...పిటీషనర్లు**

మరియు

గూడవిల్లి గోవిందరాజు వగైరా **...రెస్పాండెంట్లు**

నోటీసు

టు: ఆర్-7:

గండేటి కిషోర్ కుమార్, తండ్రి: చిన్నప్ప, వయస్సు 41 సంIIలు, డో.నెం. 1-113, మర్రివీడు గ్రామం, ఏలేశ్వరం మండలం.

పిటీషనర్లు పై నెంబరు ఐ.పి. దాఖలు చేసుకునియున్నందున సదరు ఐ.పి.లో ఆర్7 అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు మరియు లావాదేవీలు, బాకీలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.18-04-2023వ తేదీన ఉదయం గంII 10:30 నిIIలకు మీరు గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు, ఆక్షపణలు ఉన్న ఎడల తెలియపరుచుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

బుగత వెంకట శివన్నారాయణ

అడ్వకేట్, ప్రత్తిపాడు. సెల్: 98490 64436